# 1

## సంఘము :

# దాని ప్రాముఖ్యత

**అది ఏది కాదు**

1. **అది భౌతికమైన కట్టడం కాదని నీకు ఎలా తెలుసు (అపొ. 7:48; 17:24)?**
   ఎ. సంఘంమీదికి ఏమి వచ్చింది (అపొ. 5:11)? భౌతికమైన కట్టడం భయపడుతుందా?
   బి. సంఘపు చెవికి వచ్చిన సమాచారమేమి (అపొ. 11:22)? భౌతికమైన కట్టడానికి అలాటివి ఉంటాయా?
      (1) అలాటప్పుడు కూడుకునే స్థలాన్ని "క్రీస్తు సంఘము"ని ఎందుకు పిలుస్తావు? "ఒకదాని స్థలంలో మరియొక పదాన్ని సూచించే అలంకారం; మంచి బల్ల – (అంటే మంచి భోజనం అని అర్థం)."
      (2) నిజంగా క్రీస్తు "పాత్ర" కొరకు కృతజ్ఞతాస్తుతులు అర్పించాడా (1 కొరింథీ. 11:25)? ఆయన కృతజ్ఞతాస్తుతులు చెల్లించి "పాత్ర"లోని దాన్ని ఆశీర్వదించాడా లేక కృతజ్ఞతాస్తుతులు చెల్లించాడా?
      (3) కూడే స్థలం అక్షరార్థంగా సంఘమా? లేక సంఘం (చర్చ్) కూడుకొనే స్థలానికి వెళ్తుందా?
2. **కేవలం బాప్తిస్మం పొందిన జనుల కూటమే సంఘమైయుండనక్కరలేదు ఎందువలన?**
   ఎ. బాప్తిస్మమిచ్చు యోహానుచే బాప్తిస్మం పొందిన గొప్ప జనుల గుంపులను వర్ణించు (మత్తయి 3:5, 6).
   బాప్తిస్మం పొందినవారిలో ఎవరును సంఘ రాజ్యమై యుండలేదని చూపు (మత్తయి 3:2; 11:11).
   బి. యోహానుకంటె ఎక్కువ మంది శిష్యులను చేసినదెవరు (యోహాను 4:1, 2)?
   అక్కడ బాప్తిస్మం పొందినవారు సంఘం కాదని నిరూపించు (మత్తయి 4:17; 16:18).
      (1) సంఘ సభ్యులందరు బాప్తిస్మం పొందినవారని నిరూపించు (1 కొరింథీ. 12:13, 27).
      (2) యోహాను, యేసు అనేవారిచేత బాప్తిస్మం పొందినవారిలో ఎవరును సంఘ సభ్యులు ఎందుకు కాలేదు?

అప్పుడు సంఘం కేవలం సిద్ధపాటులో ఉన్నదే గాని స్థాపింపబడి యుండలేదు.

## అది ఏమైయున్నది

1. **ఏ భావంలో సంఘము స్థానిక సమాజమైయున్నది?**
   "సమాజము" (congregation) అనేది మూడు పదముల రూపమైయున్నది: *con+gregare* పోగుచేయు, మరియు grex, ఒక మంద. అందువలన అది సమాజము, కూడికయై ఉంది.
2. **"సంఘము" అనే పదాన్ని నిర్వచించు.**
   అది గ్రీకు *ekklesia*నుండి వచ్చింది; మరియు ఈ రూపము *ek* నుండి, మరియు *kaleo* పిలుచుట. దానికి "పిలువబడినవారని" భావము.
   - ఎ. ఈ పదము ఎల్లప్పుడు మత సంబంధమైన భావంతోనే ఉపయోగింపబడిందా? లేదు. అపొ. 19:32లోని కూడిక *ekklesia*లోనుండి వచ్చిందే. అక్కడ అది ఆవేశంతో కూడిన మూకను సూచిస్తుంది.
   - బి. "పిలువబడినవార"నే భావంతో ఏ సమాజ కూడికయైనా సంఘం కాదా?
   - సి. పిలువబడిన ఏ సమాజానికిని సంఘానికిని మధ్య వ్యత్యాసం చూపుము సంఘము సువార్తచేత పిలువబడినవారు (2 థెస్స. 2:13, 14), దేవుని ఆరాధించడానికి కూడి వచ్చే క్రైస్తవుల సమాజమైయుంది (అపొ. 20:7).
   - డి. "పిలువబడడంలో" ఒకడు ఎక్కడనుండి ఎక్కడికి పిలువబడ్డాడు (1 పేతురు 2:9బి)?
   - ఇ. సంఘముతో లోకానికి ఉన్న సంబంధమేమి (1 యోహాను 2:15)?
     - (1) లోకములో ఉన్నదేది? అది దేవునినుండి కలిగిందా లేక దేనినుండి (1 యోహాను 2:16)?
     - (2) లోకం ఏమైపోతుంది? పిలువబడినవారు ఏమౌతారు (1 యోహాను 2:17)?

## సంఘమునకున్న కొన్ని లేఖనానుసారమైన పేర్లు

1. **కుటుంబ సంబంధమైన బాంధవ్యంలో సంఘమేమైయుంది (1 తిమోతి 3:15)?**
   - ఎ. ఈ యింటిలో, తండ్రి ఎవరు (రోమా 8:16బి)?
   - బి ఈ యింటిలో, కుటుంబ సభ్యులెవరు (రోమా 8:17ఎ)?
2. **దేవుని నివాసానికి సంబంధించి, సంఘం ఏమైయుంది (1 కొరింథీ. 3:16)?**
   - ఎ. సంఘమనే ఈ దేవాలయంలో, సభ్యులు ఏమైయుంటారు (1 పేతురు 2:5ఎ)? ఈ సజీవమైన రాళ్లు ఎందుకు కలిసి కట్టబడ్డాయి (1 పేతురు 2:5బి)?
   - బి. ఈ కట్టడంలో దేవుడు ఎలా నివసిస్తాడు (ఎఫెసీ. 2:22)?
   - సి. ఈ కట్టడంలో క్రీస్తుకు ఎలాటి సంబంధముంటుంది (ఎఫెసీ. 2:20)?

**3. వ్యవసాయానికి సంబంధించి, సంఘం ఏమైయుంది (1 కొరింథీ. 3:9)?**

**4. నమ్మకత్వానికి సంబంధించి, సంఘం ఏమైయుంది (గలతీ. 6:10)?**

**5. నిర్వహణకు సంబంధించి, సంఘం ఏమైయుంది (ఎఫెసీ. 1:22, 23; కొలస్సీ. 1:18)?**

ఎ. క్రీస్తు శరీరంతో ఎట్టి సంబంధం కలిగియున్నాడు (కొలస్సీ. 1:18ఎ)? శరీరంతో క్రైస్తవులు ఎట్టి సంబంధం కలిగినవారైయున్నారు (రోమా 12:4, 5)?

బి. వేటిపైన ఆయన సంఘమునకు శిరస్సైయున్నాడు (ఎఫెసీ. 1:22)?

సి. శరీరములో సంపూర్ణతయైనదేది (ఎఫెసీ. 1:23)?

**6. వివాహ బాంధవ్యానికి సంబంధించి, సంఘము ఏమైయుంది (ఎఫెసీ. 5:22-25)?**